నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
శుక్రవారం
02,మే 2025

# ఈదురు గాలులతో వర్షం

**అనకాపల్లి- నవభూమి :** జిల్లాలో పలు మండలాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు దఫదఫాలుగా వర్షం కురిసింది. ఈదురు గాలులు వీచడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అనకాపల్లి, కశింకోట, పరవాడ, సబ్బవరం ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున, సాయంత్రం ఈదురు గాలులతో కుండపోతగా వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. డ్రైనేజీలు పొంగడంతో రహదారులు జలమయం అయ్యాయి. అచ్యుతాపురం, ఎలమంచిలి మండలాల్లోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో భారీ వర్షం పడింది. ఇళ్లపై రేకులు లేచిపోయాయి. గొర్లెధర్మవరంలో పిడుగుపడి గేదె మృతిచెందింది. ఏటికొప్పాకలో ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు కలవడంతో నిప్పు రవ్వలు కిందనున్న గడ్డి వాములపై పడడంతో దగ్ధం అయ్యాయి. పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల్లో ఈదురుగాలులతో మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. మామిడి తోటల్లో కాయలు నేలరాయి. మాకవరపాలెం, నర్సీపట్నం, రాంబిల్లి, చోడవరం, రావికమతం, దేవరాపల్లి, గొలుగొండ, చీడికాడ, బుచ్చెయ్యపేట, రోలుగుంట, కె.కోటపాడు మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. కాగా ఈ వర్షం రబీ పంటలకు, సరుగుడు తోటలకు మేలు చేస్తుందని రైతులు చెబుతున్నారు. సబ్బవరంలో 54 మి.మీ.ల వర్షంజిల్లాలో బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 21 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సబ్బవరం మండలంలో 54 మిల్లీమీటర్లు కురిసింది.


టలో కురుసున భారీ వరం

## నూతన పింఛన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్,జిల్లా ప్రత్యేక అధికారి దెందులూరు ఎమ్మెల్యే





**దెందులూరు. మే1 నవభూమి :**తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా అమలు చేస్తూ ఒకటో తేదీని ఇళ్లకు వెళ్లి మరి నూతన పింఛన్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి చెందుతుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు మండలం వట్లూరు శౌరిపురంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి ఏలూరు జిల్లా ప్రత్యేక అధికారి అమరాపాలితో కలిసి అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మరియు కూటమి కూటమి నాయకులు పింఛన్లను పంపిణీ చేశారు.

## కార్మికులకు పండగ దినం మేడే



**పుల్లలచెరువు-నవభూమి :**మేడే సందర్భంగా పుల్లలచెరువు మండల కేంద్రంలో ఎర్రజెండాను ఏఐటిసి నాయకులు ఎర్రజర్ల కనకరత్న చారి ఎగరవేశారు. .ప్రజానాట్యమండలి అధ్యక్షులు గుంటూరు శ్రీనివాసరావు చారి విప్లవ గేయాలను ఆలపించారు. కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి జివి గురునాదం , మాట్లాడుతూ కార్మికులకు పండగ దినం మేడే ప్రపంచంలోని కార్మికులందరూ తమ హక్కులు సాధన దినోత్సవం గా ఒకటవ మే 1 తేదీని జరుపుకుంటున్నాం , 1886 ముందు కార్మికులు వెట్టిచాకిరితో మగ్గిపోతూ రోజుకు 18 గంటల పాటు పనిచేసేవారని శ్రమ దోపిడీకి మగ్గిపోతున్న కార్మికుల కోసం 8 గంటల పని దినాలు కార్యక్రమాన్ని పోరాటాలతో సాధించుకున్నారని, ఆరోజు జరిగిన పోరాటాల్లో కార్మికులు ప్రాణాలకు కోల్పోయారన్నారు శ్రమ దోపిడి కి వ్యతిరేకంగాకార్మికుల ఉద్యమాలతోనే కార్మిక హక్కులను సాధించుకుందన్నారు , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక రంగాన్ని నిరువేరెం చేస్తుందన్నారు . కార్మికులకు ఇవ్వాల్సిన సంక్షేమం ఈరోజు కార్మికులకు అందటం లేదన్నారు . బడుగు బలహీన వర్గాల కార్మికుల కోసం నిరంతరం అండగా నిలిచి ఉన్నదని అన్నారు . వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో గల తీగలేరు కాలవకు కోసం అందరూ పోస్ట్ కార్డు పోరాటంలో రైతులు కార్మికులు అందరూ పాల్గొనాలని కోరారు మండలంలో అవినీతి పాలన సాగుతుందని ప్రభుత్వ నిధులు దృనియోగం అవుతున్నాయని ఈరోజు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నానన్నారు . సంబంధించిన నాయకులు ప్రజాప్రతి నిధులు వాటిపై వివరణ ఇవ్వాలని కోరారు . అధికారంలో ఉన్న లేకపోయిన ప్రజల కోసం నిరంతరం కార్మిక కర్షక కోసం పోరాడే ఏకైక పార్టీ సిపిఐ పార్టీని ఆయన అన్నారు , కార్యక్రమంలో చింతలచెరువు రాములు, గొడుగు బ్రహ్మయ్య, షేక్ సుభాని , తుమ్మలు సమ్మద్ , బడిపాటి వెంకటేశ్వర్లు ఆర్యవుల సామేలు , ముఠావర్కసు ఆటో కార్మికులు బేల్దారి కార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ,

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు, మే 01(నవభూమి):**ఎమ్మిగనూరు మండలం పరిధిలోని కోటెకల్ పంచాయితీకి చెందిన బోడబండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఇది కేవలం పింఛను కాదు, ప్రజల జీవన గమ్యానికి టీడీపీ ఇచ్చే గ్యారెంటీ అని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీ నేడు మే 1వ తేదీ నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 89,788 వితంతువులకు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్లు అందుతున్నాయని, ఈ పథకం వలన వితంతువులు జీవితాల్లో భరోసా కలుగుతోందని ఆయన అన్నారు.సంక్షేమమే లక్ష్యంగా చెప్పిన మాట నిలబెట్టుకుంటూ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇది ప్రజల జీవితాల్లో వెలుగు నింపే తెలుగుదేశం సంకల్పానికి నిలువెత్తు ఉదాహరణ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల మొహాల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం

◆ పుట్టపర్తిలో పేదలకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం మే01 నవభూమి :**పేదల మొహాల్లో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎస్బిఐ రోడ్డు బిఎస్ఎన్ఎల్ కాలనీ వీధిలో గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ ను ఒకేసారి 1000 లకు పెంచి నెలకు మొత్తం రూ.4000 లు అందజేస్తోందని తెలిపారు. ఒకే రోజు 65 లక్షల కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా రూ.4400 కోట్లు పింఛన్లు మంజూరు చేసి గ్రామాల్లో ఒక పండుగ వాతావరణం నెలకొనే విధంగా ప్రభుత్వం ప్రతి నెల 1 న చర్యలు తీసుకుందని చెప్పారు. కుల మతాలకు పార్టీల కచ్చితంగా పేదలకు పెన్షన్లు మంజూరు చేసి ఇది మంచి ప్రభుత్వమని సగర్వంగా ప్రజల ముందుకు పోతున్నామని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కొన సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అంతకుముందు బిజెపి కూటమి నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించి సన్మానం చేశారు. అనంతరం కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పుట్టపర్తి చిత్రావతి సుందరీకరణ పనులపై మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, ఇరిగేషన్ ఎస్ ఈ విశ్వనాథ్ రెడ్డి , జిల్లా టూరిజం అధికారి నరసయ్య , కాకినాడకు చెందిన ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్ , పుట్టపర్తి తహసీల్దార్ కళ్యాణ్ ,ఆర్ డబ్లు ఎస్ అధికారులతో కలిసి చిత్రావతి రోడ్డు హారతి ఘాట్ తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ రామాంజనేయులు టిడిపి యువ నాయకులు కౌన్సిలర్ లక్ష్మీపతి రామారావు పుట్టపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్లు బీసీ గంగన్న బెస్త చలపతి టిడిపి నాయకులు గంగాధర్ నాయుడు సామకోటి ఆదినారాయణ సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్ , పై పల్లి శ్రీధర్ బద్రి ,శామీర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమతోనే నేటి పోలవరం, అమరావతి

# రాజధాని నిర్మాణాలు సాధ్యం

◆ మేడే రోజున, శ్రామికులందరికి శుభాభివందనాలు! ప్రత్యేక శుభాకాంక్షలు ◆ పుట్టపర్తిలో మున్సిపల్ కార్మికులతో కలసి మేడే వేడుకల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర





**అనంతపురం మే01 నవభూమి :**ప్రతి కార్మికుని శ్రమతోనే ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న పోలవరం, అమరావతి రాజధాని , హైకోర్టు నిర్మాణాలు జరుగుతున్నాయని ఇది కార్మికుల శ్రమ ఫలితమే అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కార్మికులు మరియు కార్మిక ఉద్యమం యొక్క చారిత్రక పోరాటాలు మరియు విజయాలను గుర్తుచేసుకునే రోజు మే డే అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి మున్సిపల్ ఆఫిస్ ఎదురుగా మున్సిపల్ కార్మికులు,ఆటో కార్మికులతో కలసి మే డే వేడుకలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అక్కడే కార్మికులు ఏర్పాటు చేసిన కేక్ ను ఎమ్మెల్యే చేత కట్ చేసి కార్మికులకు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మార్జడుతూ , కార్మికుల హక్కులు, పనికి తగ్గ సమాన వేతనాల కోసం పోరాటం చేసి సాధించుకున్న రోజు అని కొనియాడారు.సత్యసాయి జిల్లాలోని కార్మికులందరికీ, వారి కృషి మరియు వారి సేవలకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. మేడే అనేది కార్మికుల పట్ల గౌరవం మరియు వారి హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు.సత్యసాయి జిల్లాలో, వ్యవసాయ కార్మికులు, నిర్మాణ కార్మికులు, పరిశ్రమ కార్మికులు , ఇతర అనేక రంగాల్లో పని చేసే కార్మికులు ఉన్నారు. వీరి కృషి లేకుంటే, దేశం అభివృద్ధి చెందదు. ఈ రోజు వారి పనిని అభినందించి, వారి హక్కులను కాపాడటానికి మనం అందరం కలిసి కృషి చేయాలి.మేడే యొక్క చరిత్ర, 1886లో అమెరికాలో ప్రారంభమైన ఒక కార్మిక ఉద్యమం నుండి వచ్చింది. ఆ ఉద్యమం ఎనిమిది గంటల పనిదినం మరియు మంచి వేతనాల కోసం పోరాడింది. ఆ తర్వాత, ఈ ఉద్యమం అంతర్జాతీయంగా విస్తరించి, ప్రతి సంవత్సరం మే 1వ తేదీన మేడేగా జరుపుకోవాలని నిర్ణయించారు.ఈ రోజున, మనం కార్మికుల యొక్క కష్టాలను గుర్తుంచుకోవాలి మరియు వారి హక్కులను కాపాడటానికి ప్రయత్నించాలి. మనం అందరం కలిసి కార్మికులకు మద్దతు ఇవ్వాలి. మేడే రోజున, జిల్లాలోని కార్మికులకు నా అభినందనలు తెలియజేస్తున్నాను .శ్రామికులందరికి నియోజవర్గ ప్రజల తరపున,నా తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వాలంటీర్ వ్యవస్థ లేకపోయినా ఒక్కరోజులో

# ఇళ్లకు వెళ్లి పంచిన పింఛన్లు



**దెందులూరు మే 1 నవభూమి :**"నాడు అన్న ఎన్టీఆర్ గారి పాలనలో రూ.35 రూపాయలకు మొదలైన సామాజిక పింఛన్లు నేడు నాలుగువేల రూపాయలకు చేరుకున్నాయి అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడటమే మా ధ్యేయం": పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడి.మధ్యాహ్నానికే 85 శాతం పింఛన్లు పంపిణి పూర్తి..పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి. ప్రభుత్వం అందిస్తు ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. ఆమ్రపాలి పేర్కొన్నారు. గురువారం పెదపాడు మండలం వట్లూరులో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి లతో కలిసి గ్రామంలో పర్యటించి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. పించనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్దిదారులకు ప్రత్యేక అధికారి వివరించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మే మాసపు ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు అందించే క్రమంలో జిల్లాలో ఉన్న 2,59,685 మంది పించను దారులకు ప్రభుత్వం రూ. 112.98 కోట్లు విడుదల చేసిందన్నారు. గురువారం మధ్యాహ్నం నాటికే 2,21,148 మంది పించనుదారులకు రూ. 95.99 కోట్లు(85శాతం) పంపిణీ చేయడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీకి 5,292 మంది సిబ్బంది ఉదయం 7.00 గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టారన్నారు. మే 1వ తేదీన పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి మే 2వ తేదీ శుక్రవారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్.టి.ఆర్. హయాంలో రూ. 35 తో మొదలైన పింఛన్లు ఈనాడు 4 వేల రూపాయలకు చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న రూ. 4 వేల పింఛన్ లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు హాయాంలో రూ. 2,840 కు పెరిగిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన పించన్లు తో సహా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం 26 రోజుల్లో బకాయిలతో సహా పింఛన్ అందించడం జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతకు ఇది మచ్చుతునక అన్నారు. గ్రామంలో పక్షవాతంతో మంచం పట్టిన వృద్ధుని పరామర్శించే సమయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చూచి కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ సందర్భంగా అతనికి ధైర్యానిస్తూ ఇప్పుడే ప్రత్యేక అధికారి వారు ప్రస్తుత పెన్షన్ ను రూ. 15 వేలుకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. వీరి వెంట డిఆర్డిఏ పిడి. డా. ఆర్. విజయరాజు, ఎఎంసి చైర్మన్ గారపాటి రామసీత, తహశీల్దారు కృష్ణజ్యోతి, యంపిడివో అమీల్ జమ, స్థానిక నాయకులు కొమ్మన లక్ష్మణమోహన్, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు నాయకులు కూటమి సభ్యులుతదితరులు ఉన్నారు.

## నాగ హనుమాన్ ఫ్యాక్టరీలో కార్మిక దినోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సివిల్ జడ్జి, న్యాయ , సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్



**దెందులూరు మే 1 నవభూమి :**తమ రెక్కల కష్టాన్ని నమ్ముకుని శ్రమిస్తూ జీవిస్తున్న కార్మికులు న్యాయ వ్యవస్థ రాజ్యాంగం ద్వారా వచ్చిన తమ న్యాయమైన హక్కులను విధులను తెలుసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్ అన్నారు. గురువారం దెందులూరు మండలం సింగవరం పరిధిలోని నాగ హనుమాన్ ఫ్యాక్టరీలో కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి శ్రీనివాస్ , అసిస్టెంట్ కమిషనర్ లేబర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా చట్టాలపై అవగాహన కార్యక్రమం నాగ హనుమాన్ ఫ్యాక్టరీ టెక్నికల్ డైరెక్టర్ పి భాస్కర్, టెక్నికల్ జనరల్ మేనేజర్ జి నాగేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ కే పురుషోత్తం, ఫీల్డ్ మేనేజర్ డి రాజేష్, సీఏ శ్రీనివాసరావు ఎన్ ఆంజనేయులు నేతాజీల ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె రత్న ప్రసాద్ కార్మికుల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో అత్యంత కీలకమైనవారని కార్మికులని దేశం అభివృద్ధి చెందాలంటే కార్మికుల కీలకమని వారి అభివృద్ధి సంక్షేమానికి ఫ్యాక్టరీ యాజమాన్యం సైతం కృషి చేయాలని వారి యొక్క న్యాయమైన డిమాండ్లను హక్కులను బాధ్యతలను అందరూ కలిసి నెరవేర్చవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగా హనుమాన్ సాల్వెంట్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్ మేనేజర్లు ఉద్యోగస్తులు సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## ఏలూరు దళిత సేన సింహగర్జన ధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి




**భీమవరం-నవభూమి :**పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి కార్యాలయంలో చలో ఏలూరు దళిత సేన సింహగర్జన ధర్నా వాల్ పోస్టర్ నీ ఎమ్మెల్సీ శ్రీ గోపి మూర్తి దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవిప్రకాష్ ఏలూరు జిల్లా దళిత సేన వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీగోపి మూర్తి మాట్లాడుతూ ది05-05-2025 తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద దళిత సేన చేపట్టిన చలో ఏలూరు దళిత సేన సింహ గర్జన ధర్నా కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు గోపి మూర్తి ప్రకటించి నారు ఈ సందర్భంగా గోపి మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలకు చెందిన సాగుదారులు సాగు చేసు కొనే సాగుభూములకు ఎటువంటి గ్రామసభ ఆమోదం లేకుండా రాజకీయ ప్రమేయం లేకుండా సాగు పట్టాలు మంజూరు చేయాలని అదేవిధంగా సంక్షేమ పెన్షన్ లు డప్పు కళాకారులు చర్మకారులు పెన్షన్లు లు అర్హులైన వారికి పెన్షన్లను మంజూరు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిరక్షించాలని పేర్కొన్నారు ఈ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని పేర్కొన్నారు.

## కొవ్వలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పైకప్పు షెడ్డు ఏర్పాటు



**దెందులూరు మే 01 నవభూమి :**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు విగ్రహానికి నూతన షెడ్డును పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో షెడ్యూల్ ఏర్పాటు చేశారు. దీంతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పసుపు రంగును షెడ్డు కు విగ్రహాలకు రంగులు వేసి విగ్రహం ప వర్షం పడకుండా గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో షెడ్ ను ఏర్పాటు చేశారు.

## పోతునూరులో పర్యటించిన రాష్ట్ర గవర సంఘం కార్పొరేషన్ చైర్మన్



**దెందులూరు మే ఒకటి నవ భూమి :**ఏలూరు జిల్లా దెందులూరు నియోజవకర్గం దెందులూరు మండలం పో తునూరు గ్రామం గవర పేట కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర.తెలుగుదేశం పార్టీ నాయకులు బోడేటి మోహన్ ఆధ్వర్యం లో జరిగిన సమావేశం లో మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ రేపు విజయవాడ లో జరిగే అమరావతి పునర్నిర్మాణం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గారి సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,అనంతరం గవర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న గౌరీ సంఘం దేవాలయాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గవర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ | శుక్రవారం | 02,మే 2025



## కమనీయం... అప్పన్న నిజరూపం

**సింహాచలం-నవభూమి:**ఏడాదికోసారి నిర్వహించే సింహాచలం వరాహలక్ష్మీ నృసింహస్వామి నిజరూప దర్శనం (చందనోత్సవం) బుధవారం వైభవంగా జరిగింది. లక్షకుపైగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య అప్పన్నకు పైపూతగా సమర్పించిన చందన విసర్జన కార్యక్రమాన్ని మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత అర్చకులు ప్రారంభించారు. మూలవిరాట్‌పై ఉన్న 12 మణుగుల (500 కిలోలు) సిరి చందనాన్ని నోటికి గుడ్డలు కట్టుకుని రజిత బొరిగెలతో ఒలిచి, స్వామిని నిజరూపంలోకి తీసుకువచ్చారు. అనంతరం స్వామి శిరస్సు, గుండెలపై రెండు చందనపు ముద్దలను ఉంచారు. షోడశోపచార పూజలు చేసిన తరువాత ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు కుటుంబ సభ్యులకు తొలిదర్శనం కల్పించారు. తెల్లవారుజామున 2.45 గంటల నుంచి సాధారణ భక్తులను దర్శనానికి అనుమతించారు.తరలివచ్చిన భక్తులుస్వామిని నిజరూపంలో దర్శించుకునేందుకు ఉత్తరాంధ్ర నుంచే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, ఒడిశా నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో అర్ధరాత్రి నుంచే క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. ప్రముఖులకు ఉదయం ఆరు గంటల వరకు మాత్రమే అంతరాలయ దర్శనాలు కల్పించిన అధికారులు అనంతరం నీలాద్రిగుమ్మం వద్ద గేటుకు తాళాలు వేశారు. ఇదిలావుండగా తెల్లవారుజామున జోడుభద్రాల వద్ద రూ.300 క్యూ సమీపంలో గోడ కూలి ఏడుగురు మృతి చెందడంతో సర్వత్రా ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో భక్తుల రాక తగ్గింది.

## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**దెందులూరు మే 01 నవభూమి** :దెందులూరు నియోజకవర్గం లోని పెదపాడు మండలం సకలకొత్తపల్లి లో అత్యంత ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల వారి ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ని స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆలయంలోని శ్రీ సీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ బాగుండాలని ఆరోగ్యంగా ఉండాలని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ జడ్పీటిసి దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్ సహా పలువురు కూటమి నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రావినూతలలో మేడే వేడుకలు.. సిఐటియు జెండా ఆవిష్కరణ



**రావినూతల, మే 1 (నవభూమి)** :రావినూతల గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీ కార్మికులు ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. ఆంజనేయులు మరియు సిఐటియు నాయకులు వై. రవి హాజరయ్యారు. కార్మికుల హక్కులు, పోరాటాల గురించి వారు ప్రసంగించారు. కార్మికులందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. కార్మికులు తమ సంఘీభావాన్ని చాటుతూ నినాదాలు చేశారు.

## ఆస్ట్రేలియా సంస్థతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం :

### రూ. 150 కోట్ల పెట్టుబడితో సీబీజీ ప్లాంట్ ఏర్పాటు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి



**తాడేపల్లి, మే 1(నవభూమి) :** రాష్ట్రంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ఆర్వెన్సిస్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ మేరకు గురువారం తాడేపల్లిలోని ఇంధన శాఖ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ఆర్వెన్సిస్ ప్రతినిధులకు వివరించారు. ప్రభుత్వం తరఫున పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఆర్వెన్సిస్ గ్రూప్ ప్రతినిధులు మాట్లాడుతూ, తొలుత రాష్ట్రంలో 12 నుంచి 20 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన సీబీజీ ప్లాంట్‌ను సుమారు రూ. 150 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తామని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఈ ప్లాంట్ ఏర్పాటుతో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి గొట్టిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన ఆర్వెన్సిస్ గ్రూప్‌ను ఆయన అభినందించారు. ఈ ఒప్పందం రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగ అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు.

## సర్పంచ్ షేక్ నజీర్ కుమార్తె వివాహ వేడుకలలో తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి** : రేపల్లె నియోజవర్గం నిజాంపట్నం మండలం బావాజీ పాలెం సర్పంచ్ సీనియర్ మాజీ సైనికులు షేక్ నజీర్ అహమ్మద్ కుమార్తె షేక్ నక్వీన్ అహమ్మద్ మరియు కొత్వాల్ గుల్మషా కామిల్ ల వివాహ వేడుకలలో మాజీ సైనికులతో కలిసి పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. శుభా కాంక్షలు తెలియ జేసిన వారిలో మాజీ సైనికులు , బాపట్ల అంజుమాన్ కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ, నిజాంపట్నం ప్రెసిడెంట్ షేక్ సుల్తాన్, నిజాంపట్నం అంజుమాన్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, సీనియర్ మాజీ సైనికులు షేక్ అల్లావుద్దీన్, షేక్ మస్తాన్, షేక్ ఎస్బిఐ అల్లా భక్షి, సుభాన్ అలీ, నిజాముద్దీన్, షేక్ కరిముల్లా, రుక్మధర రావు, షేక్ బాబీ లాల్, మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

◆ జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు రావాలి ◆ ఎం.బండమీదపల్లిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ




**అనంతపురం, మే 01 నవభూమి :**జిల్లాలో గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు.ముందుగా ఎం.బండమీదపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలోని లాలాసాహెబ్ పల్లి వద్దనున్న చెరువులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్వయంగా గడ్డపార చేతబట్టి జిల్లా కలెక్టర్ ఉపాధి పనులు చేశారు. రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల పనులు చేయగలుగుతున్నారు, మంచినీరు ఇస్తున్నారా, నీడ ఏర్పాటు చేశారా, ఇతర వివరాలు, కూలీల సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలను తీసుకురావాలన్నారు. ఉపాధి పనులను చక్కగా చేయాలని, యావరేజ్ రేట్ పెరగాలన్నారు. కూలీలకు నీడ పెద్దగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు చేసేటప్పుడు ఏవైనా ప్రమాదాలు జరిగితే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు తోడుగా ఉంటాయన్నారు. ఉపాధి పనులు చేస్తే రోజుకు 300 రూపాయలు వస్తుందని, గ్రామంలో ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు రావాలని, మీ చుట్టుపక్కల వారికి కూడా ఉపాధి పనులకు రావాలని కూలీలు చెప్పాలని జిల్లా కలెక్టర్ సూచించారు.తదనంతరం రైతు సాధిక్ వలీ తోటలో ఫారంపాండ్ నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆ తరువాత గ్రామంలో రైతు బి.గోవిందు నిర్మించుకున్న పశువుల షెడ్డును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. 2.30 లక్షల రూపాయల అంచనాతో పశువుల షెడ్డును ఏర్పాటు చేయడం జరగగా, రైతుకు బహువార్షిక పశుగ్రాస క్షేత్రం (పెరీనియం ఫాడర్)ను ఇచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ చివరన ఏర్పాటు చేసిన పశువుల తొట్టెను తనిఖీ చేశారు. ఆ తరువాత గ్రామంలో ప్రజలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధించడంలో భాగంగా జిల్లాలోని గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా మార్చాలన్నారు. ఇందుకోసం గ్రామాల్లో గోశాలలు ఏర్పాటు, ఇంకుడు గుంతలు, ఫారంపాండ్లు, పశు వుల షెడ్లు, నీటి తొట్టెలు, బహువార్షిక పశుగ్రాస క్షేత్రం ఏర్పాటు, తదితరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని, వీటన్నింటి ద్వారా గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేసిన విధంగా పేదల సేవలో ప్రభుత్వం కింద తరలివచ్చి ఇంటింటికి వెళ్లి పెన్షన్లను ఇవ్వడం, గ్రామ అభివృద్ధి పనులు చేస్తున్నామని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి నెల ఒక నియోజకవర్గంలోని ఒక గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందిస్తున్నామని, ఈరోజు రాప్తాడు నియోజకవర్గంలోని బండమీదపల్లిలో పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి అందించామన్నారు. గ్రామంలో పరిశుభ్రత ఇంకా మెరుగయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం మానివేయాలని, మురికినీరు వెళ్లేందుకు కాలువలు ఉండాలని, గ్రామం గురించి, మీ చుట్టుపక్కలవారి గురించి ప్రజలంతా ఆలోచించాలన్నారు. వేసవికాలంలో 100 శాతం జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు రావాలని, పనులకు వెళ్తే ఆదాయం వస్తుందని, కూలీలంతా పనులకు వచ్చేలా చేయాల్సిన బాధ్యత ఎంపీడీవో, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులపై ఉందన్నారు. ఉపాధి పనులు చేయడం ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని, ఎక్కువ పంటలు పండించే అవకాశం ఉంటుందన్నారు. హార్టికల్చర్ లో మామిడి తోటల పెంపకాన్ని మరింత ఎక్కువ ప్రోత్సహిస్తామని, ఉపాధి హామీ కింద ఉద్యాన పంటల మొక్కలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఉండాలని, పొలాల్లో ఫారంపాండ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంటి వద్ద పశువులు ఉండాలని, వాటి నుంచి ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా చిత్తూరు జిల్లాలో గోశాలలను ఏర్పాటు చేయగా, రెండవ స్థానంలో అనంతపురం జిల్లాలో 1,400 పైగా గోశాలలను ఏర్పాటు చేశామని, వాటిని ఇంకా ఎక్కువగా చేపడుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బండమీద పల్లి నుంచి లాలాసాహెబ్ పల్లి వరకు తారు రోడ్డు నిర్మించాలని, ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు గ్రామానికి రోడ్డు మంజూరు చేస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. చివరగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం (ఎస్డబ్ల్యుపిసి షెడ్డు)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, డిఎల్డిఓ లాలితాబాయి, తహసీల్దార్ విజయ కుమారి, ఎంపిడిఓ విజయలక్ష్మి, డిఎల్పిఓ విజయ కుమార్, సర్పంచ్ పద్మావతి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి

◆ నారా లోకేష్ కార్మికుల కష్టాలను దగ్గర నుంచి చూశారు ◆ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు ఘనంగా మేడే వేడుకలు
◆ మేడే వేడుకల్లో టీఎన్టీయూసీ నాయకులు



**అనంతపురం మే 01నవభూమి** :కూటమి వచ్చాక కార్మికుల కష్టాలు తీరుతున్నాయని అనంతపురం జిల్లా టీఎన్టీయూసీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో మేడే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి వేడుకల్ని ప్రారంభించారు. కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారాం, ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు పోతుల నరసింహులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిఎన్టియుసి అనుబంధ సంఘాల వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు కార్మిక దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించినట్టు తెలిపారు. నగరంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మిక పక్షపాతిగా పని చేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ కార్మికుల కష్టాలను దగ్గర నుంచి చూశారని అందుకే వారి కష్టాలను తీర్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించారన్నారు. ఆటో కార్మికుల కష్టాలు చూసి వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. గత ఐదేళ్లలో కార్మికుల కష్టాలను వైసీపీ నాయకులు ఏ నాడు పట్టించుకోలేదన్నారు. 2014-2019 మధ్య టిడిపి ప్రభుత్వంలో అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంపు, ఆర్టీసీ కార్మికులకు ఐఆర్, ఫిట్మెంట్ వంటివి అందించారని గుర్తు చేశారు. చంద్రన్న పాలనలోనే కార్మికులంతా సంతోషంగా ఉన్నారని టీఎన్టీయూసీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కార్పొరేటర్ బాలాంజనేయులు,కడియాల కొండన్న, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణ కుమార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సైఫుద్దిన్, కురుబ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మున్వర్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, మల్లెల దుర్గేష్, ఓంకార్ రెడ్డి, దగ్గుపాటి రాజా, కృష్ణం రఘు, వెంకటేశ్వర రెడ్డి, నాగభూషణం, పోతుల మంజునాథ్, ఎన్ బీకే నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

◆ ఏ ఆపద వచ్చినా ఇంటి పెద్ద కొడుకు చంద్రబాబు అండగా ఉంటారు ◆ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.17 లక్షల 73 వేలు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంత పురం మే 01నవ భూమి** :పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. ఆస్పత్రిలో చికిత్స పొంది లక్షలాది రూపాయలు వైద్య చికిత్సల ఖర్చు చేసుకొని ఆర్థికంగా చితికిపోయిన పలు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయ చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పేదలకు జబ్బు చేస్తే రోగం నయం చేసుకోవడానికి లక్షలాది రూపాయలు ఆస్పత్రులకు చెల్లించలేని పేదలకు ప్రభుత్వం అండగా ఉండి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని పేర్కొన్నారు. ఇంట్లో ఉన్న వారికి పెద్ద జబ్బు చేస్తే దాన్ని నయం చేసుకోవడానికి లక్షలాది రూపాయలు కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించే పరిస్థితి ఉన్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తోంది అన్నారు అంతే కాకుండా కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది లక్షలాది రూపాయలు వెచ్చించి తీవ్రంగా నష్టపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబాలకు ఒక విశ్వాసాన్ని నమ్మకాన్ని భరోసాను కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఆపదలో అండగా నిలుస్తున్న ఇలాంటి మంచి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ,ఇలాంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు పెద్ద కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన దేవరేంటి చక్రవర్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 10 లక్షల రూపాయలు, వెంగళమ్మ చెరువు గ్రామానికి చెందిన బి గోపాల్ కి రూ.5 లక్షల 50 వేలు నల్లమాడ మండలం కుటాలపల్లికి చెందిన దుద్దుకుంట సోమశేఖర్ రెడ్డికి 2,13,406 ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు.పుట్టపర్తి మండలం మామిళ్ళ కుంట క్రాస్ లో గుడిపాటి శంకరప్ప వర్ధంతికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. కీర్తిశేషులు డాక్టర్ శంకరప్ప సమాధి ఘాటు వద్ద ఎమ్మెల్యే పల్లె సింధూర పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. శంకరప్ప వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# అడుగడుగునా సమన్వయలోపం

**విశాఖపట్నం-నవభూమి** :సింహాచలం చందనోత్సవంలో ఈసారి కూడా భక్తులు ఇబ్బందిపడ్డారు. బస్సులు అందుబాటులో లేక కాలినడకకే కిందికి దిగి వెళ్లారు. ఉత్సవ నిర్వహణలో ఏటా అధికారులు విఫలమవుతూనే ఉన్నారు. ఈసారీ అదే జరిగింది. వివిధ శాఖల మధ్య సమన్వయం కొరవడింది. గత ఏడాది ఎన్నికల కారణంగా ప్రొటోకాల్ లేకపోవడంతో అధికారులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. అంతేకాకుండా అంతకు ముందు ఏడాది చేదు అనుభవాలతో కొన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. కొండపైకి ప్రైవేటు వాహనాల సంఖ్య తగ్గించారు. బస్టాండులో రోప్ పార్టీలను పెట్టి వచ్చిన భక్తులను వచ్చినట్టుగా బస్సుల్లో ఎక్కించి కిందికి పంపించారు. ఎవరినీ బస్సు కోసం ఐదు నిమిషాలు కూడా వేచి ఉంచలేదు. దాంతో ఉత్సవం విజయవంతమైంది. ఈ ఏడాది కూడా ప్రైవేటు వాహనాలను అనమతించడం లేదని, వీవీఐపీలకు కూడా కొండ కింది నుంచి ఏసీ బస్సులు, ఇన్నోవా కార్లు పెట్టామని ప్రకటించారు. పోలీసు బందోబస్తు కూడా భారీగా ఏర్పాటుచేశారు. అయితే ప్రతి ఒక్కరూ ప్రకటనలకే పరిమితమై, విధి నిర్వహణలో చిత్తశుద్ధి చూపించలేదు.

## అమరావతికి తరలి వెళ్లిన అర్బన్ టిడిపి నాయకులు

### శుక్రవారం అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించనున్న ప్రధాని మోడీ

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లిన నాయకులు



**అనంతపురం మే 01నవభూమి** :అమరావతి పునర్నిర్మాణ సభకు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద ఇందు కోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున అమరావతికి తరలి వెళ్లారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. జై అమరావతి అంటూ టిడిపి నాయకులు నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతి దేశంలోనే తొలి అత్యాధునిక, సాంకేతిక నగరం కాబోతుందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రపంచ ప్రఖ్యాత నగరాలకు ధీటుగా నిర్మాణం కాబోతున్న పనుల ప్రారంభోత్సవానికి తాము వెళ్లడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ ల డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, వేలూరు మారుతి నాయుడు, బండి కాశీ విశ్వనాథ్, మణికంఠ బాబు, వడ్డే వెంకటేష్, శివాజీ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి నియోజకవర్గ రోడ్లకు భారీగా నిధులు మంజూరు :

### 9.85 కోట్ల రూపాయలతో పునరుద్ధరణ పనులు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, మే 1(అద్దంకి) :** అద్దంకి నియోజకవర్గంలోని పలు ముఖ్యమైన రోడ్ల దుస్థితికి త్వరలో విముక్తి లభించనుంది. రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ నియోజక వర్గంలోని రోడ్ల పునఃనిర్మాణానికి ఏకంగా ?9 కోట్ల 85 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తూ నేడు జీవో 309 విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మంజూరైన నిధుల్లో భాగంగా, అద్దంకి మండలంలోని శాంతినగర్, వెంపరాల, ఉప్పలపాడు మరియు మైలవరం గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి ?5 కోట్ల 10 లక్షలు కేటాయించబడ్డాయి. దీంతో ఈ ప్రాంతాలలోని ప్రజల దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం లభించనుంది.అలాగే, బల్లికురవ మండలంలోని కొప్పెరపాడు నుండి జమ్మలమడక మీదుగా కొత్తూరు మరియు వెలమవారిపాలెం వరకు ఉన్న రహదారికి ?4 కోట్ల 75 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే ప్రజలకు ఈ నిధులు ఎంతో ఉపయుక్తంగా మారనున్నాయి.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మంజూరైన నిధులతో త్వరితగతిన పనులు ప్రారంభించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ నిధుల మంజూరు పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంతులేని వేదన, మిన్నంటిన రోదన

**విశాఖపట్నం-నవభూమి** : 'బాబూ, బుజ్జీ మమ్మల్ని విడిచి వెళ్లిపోయావా...నాకు ఏ బాధొచ్చినా అమ్మా అంటూ పక్కనే ఉండేవాడివి. ఇప్పుడు నన్ను ఎవరు చూస్తారు నాన్నా. నేనేందుకు బతకాలి రా. ఆ దేవుడు నన్నైనా తీసుకుపోయాడు కాదే'...అంటూ గుండెలు అవిసేలా రోదించారు గోడ కూలిన ఘటనలో మృతిచెందిన పిల్లా మహేశ్ తల్లి శాంతి. ఈ ప్రమాదంలో శాంతి కుమారుడు, కోడలితోపాటు వియ్యపురాలు, కోడలి మేనత్త ప్రాణాలు కోల్పోయారు. గోడ కూలిన ఘటనలో మొత్తం ఏడుగురు మృతిచెందగా, అందులో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కావడం గమనార్హం. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడానికి కేజీహెచ్ మార్చురీకి తీసుకువచ్చారు. మృతుల కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చారు. విగతజీవులుగా మారిన తమ వారిని చూసి కన్నీరుమున్నీరైన తీరు అక్కడ ఉన్న వారి హృదయాలను ద్రవింపజేసింది. మృతిచెందిన వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భోరున విలపించారు. బాధిత కుటుంబ సభ్యులను మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఓదార్చేందుకు ప్రయత్నించారు.కొడుకు, కోడలు వెళ్లిపోయారు...ఎవరి కోసం బతకాలి పిల్లా శాంతి, మహేశ్ తల్లి



'నా బిడ్డను నా నుంచి దూరం చేసిన దేవుడికి దయలేదు. స్వార్థం చూసుకుని గోడలు కట్టి నా బిడ్డను నాకు కాకుండా చేశారు. బంగారంలాంటి కొడుకు, కోడలు వెళ్లిపోయారు.

## మాడుగుల మేడే వేడుకలు



**మాడుగుల మే 1 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం సిఐటీయు , వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటీయు మండల నాయకుడు ఇరట నరసింహ మూర్తి , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.భవాని మాట్లాడుతూ మే డే స్ఫూర్తి తో పెట్టు బడి దారి విధానాలను అడ్డుకుందాం,8 చట్టాలను కాపాడుకుందాం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**మాడుగుల మే 1 నవభూమి :**మాడుగుల : మండలంలోని ముకుందపురం గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.దివంగత శ్రీనాథు కనకలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు రమేష్ (ఎల్.ఐ.సి) సహకారం తో వీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వడ్డీ సత్యారావు ఆధ్వర్యం లో ఈ క్యాంపు నిర్వహించారు.విశాఖ కు చెందిన పలు కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులు ఉచితంగా తనిఖీలు చేసి మందులు అందజేశారు.అధిక సంఖ్య లో ఈ ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తులు హాజరయ్యారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయండి

### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, మే01 నవభూమి :**వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పటిష్ఠకు కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అనుబంధ పలు విభాగాలలో నియమితులైన నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి నాయకులు

### ఆత్మకూరు నియోజకవర్గం ఆనంతో అభివృద్ధి సాధ్యం

### టిడిపి మండల అధ్యక్షుడు అరికట్ల జనార్ధన్ నాయుడు

**మర్రిపాడు( నవభూమి )** :రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలు మేరకు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గనికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత అమరావతి సృష్టికర్త నారా చంద్రబాబునాయుడు ప్రజావేదిక సభకు మర్రిపాడు మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు అభివృద్ధి ఆనంతో సాధ్యమని అన్నారు సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేయాలని మండల అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఆయన సానుకూలంగా స్పందించి ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చేరవేస్తామని ఆయన అన్నారు అదేవిధంగా ఓ పక్క వర్షాలు తక్కువ అవుతున్న సందర్భంగా సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేయకపోతే బతుకుదెరువుకు పక్క రాష్ట్రాలకు వలసలు క్యూ కట్టే పరిస్థితి ఆయన అన్నారు అధికారులు చర్యలు తీసుకొని సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేస్తే కొంతమేరైనా వలసలకి కి అడ్డుకట్ట వేయచ్చని కొని ఆడారు కార్యక్రమం లో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు శాఖమూరి నారాయణ, చుంచులూరు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, సన్నువారిపల్లి టీడీపీ యువ నాయకుడు రవి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలి



**బాపట్ల – నవభూమి** : అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం కు జిల్లా నుంచి తరలి వెళ్తున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో, కలెక్టరేట్ సిబ్బందితో మరియు వీక్షణ సమావేశం ద్వారా భోజన స్టాల్స్ వద్ద విధులు కేటాయించిన అధికారులతో, అన్ని మండల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జడ్పీ సీఈఓ లు, ఎంపీడీవోలు, ఎమ్మెస్వోలు, డి హెచ్ హెచ్ లు, సిఎస్ఓ లతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి హాజరైనందుకు బాపట్ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు సిద్ధమవుతున్నారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. వారి కొరకు ప్రతి మండలానికి అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాట్లు చేయడమైనదని అన్నారు. మండలానికి కేటాయించిన బస్సులలో 50 శాతం ప్రజాప్రతినిధులకు కేటాయించాలని ఎంపీడీవోలకు ఆయన సూచించారు. కేటాయించిన బస్సుల్లో పూర్తి శాతం ప్రజలతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఖాళీ బస్సులతో బయలుదేరకూడదని, బస్సుల్లో ప్రజలను ఎక్కించేటప్పుడు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. ప్రతి బస్సులో ఒక మహిళా పోలీస్, ఆశ వర్కర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సహాయకులుగా ఉంటారని ఆయన తెలిపారు. మహిళా పోలీసులు లేని బస్సులో పోలీసులను ఏర్పాటు చేయాలని ఆయన పోలీస్ శాఖకు తెలిపారు.బస్సులో ఉండే సిబ్బంది బస్సులో ప్రయాణికుల, ఫోన్ నెంబర్లతో సహా పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. బస్సులో వచ్చిన ప్రజలు తిరిగి వారి గ్రామమునకు చేరుకునే వరకు పూర్తి బాధ్యత వారిదేనని జిల్లా కలెక్టర్ తెలిపారు. బస్సులోని ప్రయాణికులకు ఒక్కొక్కరికి 4 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కి ఆయన సూచించారు.ప్రజల కొరకు ఏర్పాటు చేసిన బస్సులు 1వ తేది రాత్రి 7:00 నుండి 9 గంటల లోపు కేటాయించిన ప్రాంతాలకు చేరుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బస్సులో వచ్చిన డ్రైవర్, సహాయకులకు ఆ రాత్రికి భోజన,బస ఏర్పాట్లు చేయాలని ఆయన ఎంపీడీవోలకు తెలిపారు. 2వ తేదీ ఉదయం అల్పాహారాలు ముగించుకొని 9 గంటల లోపు బస్సులు బయలుదేరాలని వాటికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. బాపట్ల జిల్లా నుంచి తరలి వెళ్లే ప్రజలకు మధ్యాహ్నం , రాత్రికి భోజన సౌకర్యాలు, త్రాగునీటి సౌకర్యాలు మండలాల వారీగా నాలుగు ప్రాంతాలలో స్టాల్స్ ఏర్పాటు చేయడమైనది ఆయన తెలిపారు. మార్టూరు, యద్దనపూడి, అద్దంకి,బల్లికురవ, సంతమాగులూరు, జె.పంగులూరు, కొరిశపాడు మండలాల నుంచి వచ్చే ప్రజలకు మార్టూరు దాటిన తర్వాత తాడిపూడి గ్రామం వద్ద, పర్చూరు, చినగంజాం, కారంచేడు, చీరాల, వేటపాలెం, ఇంకొల్లు మండలాల నుండి వచ్చే ప్రజలకు ప్రతిపాడు లో పెట్రోల్ బంకు దగ్గర, బాపట్ల, కర్లపాలెం, నగరం, చెరుకుపల్లి, మండలాల నుండి వచ్చే ప్రజలకు పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో, రేపల్లె,వేమూరు, నిజాంపట్నం, అమర్తలూరు, భట్టిప్రోలు, కొల్లూరు, చుండూరు, పిట్లవాని పాలెం మండలానికి చెందిన ప్రజలకు నందివెలుగు సర్కిల్ దగ్గర భోజన స్టాల్స్ ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. ఆ స్టాల్స్ వద్ద భోజన సౌకర్యాల ఏర్పాటు కొరకు అధికారులకు విధులు కేటాయించడమైనదని ఆయన తెలిపారు. ఆ స్టాల్స్ కు వచ్చే బస్సులు వాటి నెంబర్లు, బస్సుల్లో ప్రయాణికుల యొక్క సంఖ్య వివరాలు అధికారులకు అందజేయడమైనదని, దాని ప్రకారంగా బస్సులో ప్రయాణించే వారికి భోజనము, పండ్లు, వాటర్ బాటిల్లను ఆసంఖ్య ప్రకారం ముందుగా బాక్స్ లను ఏర్పాటు చేసుకొని బస్సులలో అందించాలని, ఎక్కడా కూడా జాప్యం జరగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. పి 11 అని కాగితం అంటించిన బస్సులకు మాత్రమే భోజనం అందించాలని ఆయన అధికారులకు తెలిపారు.భోజన స్టాల్స్ వద్ద ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు ఆయన తెలిపారు. భోజన ప్యాకెట్లను ఎండలో ఉంచకుండా నీడ ప్రాంతంలో ఉంచాలని, అదేవిధంగా రాత్రి భోజనంనకు కూడా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. భోజన స్టాల్స్ వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. బస్సులోని ప్రయాణికులు అనారోగ్యమునకు గురైనచో వారిని దగ్గరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించేందుకు ఆరోగ్య కేంద్రాల సమాచారాన్ని తెలుసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. బాపట్ల జిల్లా నుంచి తరలి వెళ్లే బస్సుల కొరకు వెలగపూడిలో పి 11 ప్రదేశాన్ని పార్కింగ్ కొరకు కేటాయించడమైనదని ఆయన తెలిపారు. వెలగపూడి లో పార్కింగ్ సమస్య ఏర్పడకుండా జిల్లా నుంచి బయలుదేరే బస్సులపై జిల్లా పేరు, మండలం పేరు, గ్రామం పేరు, పి 11 అని పెద్ద అక్షరాలతో కాగితాలు అంటించాలని ఆయన తెలిపారు. బస్సులు గ్రామాల నుండి బయలుదేరిన దగ్గర నుండి తిరిగి ఆ గ్రామాలకు చేరేవరకు బస్సు యొక్క కదలికలను నమోదు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. బస్సులకు డీజిల్ సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ప్రజలను వారి గ్రామాలకు సురక్షితంగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. 25 మండలాలకు కోఆర్డినేటర్లను ఏర్పాటు చేయడమైనది అన్నారు. కంట్రోల్ రూమ్ నుండి ఈ కోఆర్డినేటర్లు ఆయా మండల అధికారులను ఫోన్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటారని అన్నారు. ఈ కోఆర్డినేటర్లు బస్సులోని సిబ్బందితో మాట్లాడుతూ వారికి ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటానని అన్నారు. కోఆర్డినేటర్లు ఫుడ్ పాయింట్లు,రూట్ లో డాక్టర్ల సమాచారాన్ని కలిగి బస్సులోని సిబ్బందితో మాట్లాడుతూ వారికి దిశా నిర్దేశం చేస్తారని ఆయన తెలిపారు. ఎక్కడైనా సమస్య వచ్చిన ముందుగా ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు తెలియజేయాలని, వారు స్పందించిన పక్షంలో మండల ప్రత్యేక అధికారులకు,సిఎస్ఓలకు తెలియజేయాలని వారు స్పందించని ఎడల డిఆర్ఓ, పీ డి ఆర్ డి ఏ లకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోఆర్డినేటర్లకు సూచించారు. బస్సు బయలుదేరిన దగ్గర నుండి తిరిగి ఆ గ్రామానికి చేరుకునే వరకు కోఆర్డినేటర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు మరియు 25 మండలాలకి కేటాయించిన కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి ఆధ్యాత్మిక కేంద్రానికి పూర్వ వైభవం తీసుకొద్దాం

◆ కనీవినీ ఎరుగని రీతిలో పుట్టపర్తిని అభివృద్ధి చేద్దాం◆ బెంగళూరు గ్రీన్ సిటి లాగా పుట్టపర్తిని బ్యూటీ సిటిగా మారుద్దాం◆ సత్యసాయి ట్రస్టు సహకారంతో బాబా శత జయంతోత్సవాల నాటికి అత్యంత సుందర పట్టణంగా ముస్తాబు చేద్దాం





**అనంతపురం మే 01నవభూమి :**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి పూర్వ వైభవం తీసుకొద్దామని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులకు సూచించారు. సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల వేడుకల ఏర్పాట్లపై పుట్టపర్తి నగర అభివృద్ధి పనులపై గురువారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి సుందరీకరణ పనులపై కాకినాడ నుంచి వచ్చిన ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్ ,టూరిజం జిల్లా అధికారి నర్సయ్య ,రెవిన్యూ తరపున ఇంచార్జి తహసిల్దార్ కళ్యాణ్ ,ఇరిగేషన్ ఎస్ ఈ విశ్వనాథ్ రెడ్డి , డి ఈ గంగాధర్ ,ఆర్ డబ్ల్యూఎస్ ,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ఇతర శాఖ అధికారులతో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమీక్ష నిర్వహించారు. ముందుగా ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్తో ఈ అభివృద్ధి పనుల డి పి ఆర్ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నగరాన్ని సుందర పట్టణంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ ఏడాది నవంబర్ 23న జరిగే బాబా శతజయంతోత్సవాల నాటికి పుట్టపర్తి నగరంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా రూ 105 కోట్లతో చిత్రావతి రోడ్డు విస్తరణ తో పాటు నదీ పరివాహక ప్రాంతంలో అత్యంత సుందరీకరణ పనులు త్వరగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో సుమారు 167 కోట్లతో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అది త్వరగా మంజూరు అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు. అంతేకాకుండా పుట్టపర్తి నగర ప్రధాన రహదారులతో పాటు పుట్టపర్తికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రహదారులన్నీ అందంగా తీర్చిదిద్దే విధంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి వాటికి అవసరమయ్యే నిధుల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు .అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రసాదం ప్రాజెక్టు కింద మరియు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పుట్టపర్తి నగర అభివృద్ధికి సుమారు 864 కోట్ల నిధులు అవసరమవుతాయని ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేంద్ర ,రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు ప్రత్యేక దృష్టి సాదిస్తానని తెలిపారు. సత్య సాయి ట్రస్ట్ సహకారంతో బాబా శతజయంతి వేడుకలకు పుట్టపర్తి నగర అభివృద్ధి తో పాటు వివిధ అభివృద్ధి పనులు త్వరగా జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. శిల్పారామంలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటుతోపాటు మున్సిపల్ పరిధిలోని పుడ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 14 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుట్టపర్తిని బ్యూటిఫుల్ సిటీగా బెంగళూరు గ్రీన్ సిటీ తరహాలో హాబీబియా మొక్కలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. సత్యసాయి ట్రస్టు సహకారంతో పుట్టపర్తి ప్రధాన రహదారులపై మహాత్ముల విగ్రహాల ఏర్పాటు ,ఇండోర్ స్టేడియం మ్యూజియంఅదనపు మరుగుదొడ్లు త్రాగునీరు ఏర్పాటుకు ఆయా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిపాదనలు పంపాలని కోరారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం పై ప్రత్యేక సాధించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి నగరమంతా సోలార్ తో విద్యుత్ తెలుగులో ప్రత్యేక లైటింగ్ తో రంగురంగుల నగరంగా తీర్చిదిద్దే విధంగా చూడాలని కోరారు. చిత్రావతి చెక్ డాం ప్రత్యేకంగా నింపడానికి బుక్కు పట్నం చెరువు నుంచి నీటిని సరఫరా చేయడానికి రూ.3కోట్లతో నీటి ఎత్తిపోతల పథకం అమలుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆ శాఖ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఆయా శాఖల సమన్వయంతో నిధులు మంజూరుకు డిపిఆర్ ప్రాజెక్టు తయారు చేయాలని ఇరిగేషన్ టూరిజం మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అంతకుముందు పుట్టపర్తి చిత్రావతి రోడ్డు చెక్ డాం హారతి ఘాట్ వద్ద నదీ పరివాహక ప్రాంతాలను ఎమ్మెల్యేతో పాటు అధికారులు పరిశీలించారు. గోదావరి పుష్కరాలు తరహాలో స్నానపు ఘట్టాలు మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పుట్టపర్తి నగరాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దే విధంగా మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. పుట్టపర్తిలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం తో నిండి ఉండి అపరిశుభ్రంగా ఉందని ఇలా లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా చిత్రావతి రోడ్డు విస్తరణ చేస్తున్నందున ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇరిగేషన్ భూమిని ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారందరికీ నోటీసులు ఇచ్చి వాటిని త్వరగా తొలగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, టిడిపి యువ నాయకులు పట్టణ కౌన్సిలర్ లక్ష్మీపతి రామారావు గంగాధర్ నాయుడు సామకోటి ఆదినారాయణ, మాజీ చైర్మన్ బీసీ గంగన్న బెస్త చలపతి, సురేష్ చౌదరి కృష్ణ ప్రసాద్, పైపల్లి శ్రీధర్ చౌదరి భద్రీ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల – నవభూమి** : బాపట్ల జిల్లాలో పెన్షన్ల పంపిణీ సక్రంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక బాపట్ల మున్సిపాలిటీ భీమావారి పాలెం సచివాలయం పరిధిలో పెన్షన్లను జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2లక్షల78,వేల5 2మందికి వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉందని ఈరోజు ఉదయం10 గంటలకు 1లక్ష 54వేల155మందికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని అని ఆయన చెప్పారు. జిల్లాలో ఉదయం 5 గంటల నుండి అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం ప్రారంభించారని ఇప్పటి వరకు 70 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల మున్సిపాలిటీ భీమా వారి పాలెం కాకి సుబ్బులు అనే వృద్ధు రాలకు 4వేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ను కలెక్టర్ అందజేశారు. పెన్షన్ డబ్బుతో ఏమి చేస్తారని లబ్ధిదారున్ని కలెక్టర్ అడగగా తాను అనారోగ్యానికి గురయ్యానని మందులు వాడు కోవడానికి పెన్షన్ డబ్బులు సరి పోతున్నాయని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుకునేవారు జనరిక్ మందుల షాపుల్లో మందులు కొనుగోలు చేస్తే చాలా తక్కువ రేట్ కి వస్తాయని కలెక్టర్ చెప్పారు. బహిరంగ మార్కెట్ లో మందుల షాపుల్లో ఉండే మాదిరి గానే జనరిక్ మందుల షాపుల్లో మెడిసిన్స్ ఉంటాయని ఎలాంటి అపోహాలు పడ నవసరం లేదని ఆయన చెప్పారు. భీమవారిపాలెంలో పఠాన్ జానీ భాష అనే వికలాంగుడుకు 6వేల రూపాయల పెన్షన్ ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. వికలాంగుల పెన్షన్ పొందుతున్న జానీ భాష తాను అద్దె గృహంలో ఉంటున్నా నని సహాయం చేయ వలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా గృహాన్ని మంజూరు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వెలుగుబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**సీతారామపురం, (నవ భూమి)** : మండల పరిధిలో 14 పంచాయతీల లోని ప్రతి గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సచివాలయ సిబ్బందితో కలిసి తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరిగి పింఛన్దారులకు నగదు అందజేశారు. సీతారామపురం పంచాయతీ పరిధిలోని పడమటి వీధిలో మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమతి తో కలిసి వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పిడుగు రమేష్ మాట్లాడుతూ వృద్ధులకు తమ జీవితంలో ఆసరాగా ఉండే విధంగా రెండు వేల రూపాయల పింఛన్ ని నాలుగువేల రూపాయలకు పెంచి ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కడు పేదరికం నుండి బయట పడాలని నిరంతర కృషి చేస్తున్న ముఖ్యమంత్రి గా రాష్ట్ర ప్రజల మనసుల్లో నారా చంద్రబాబునాయుడు ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
శుక్రవారం
02,మే 2025



# ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధరను ప్రకటించాలి

**అమలాపురం. మే1.( నవభూమి ప్రతినిధి)** పి గన్నవరం నియోజకవర్గం పి గన్నవరం. అంబాజీపేట. అయినవిల్లి. మామిడికుదురు మండలాల్లో వరి రైతుల నుంచి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి పంటకు గిట్టుబాటు ధరను ప్రకటించాలని ఆయా మండలాల ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వోలకు పీ గనవరం నియోజకవర్గ. వైయస్సార్సీపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు గురువారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం ఆరుగాలం శ్రమించి వరి కోత సమయంలో వర్షాలు కురవడంతో రైతులు చాలా నష్టపోయారని రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పీకే రావు .మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి. మండల పార్టీ అధ్యక్షులు నక్క వెంకటేశ్వరరావు. జడ్పిటిసి బూడిద వరలక్ష్మి. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు. అడ్డగల సాయిరాం. జక్కంపూడి వాసు. తులాగోపాలకృష్ణ. జడ్పిటిసి సమాఖ్య అధ్యక్షులు నెల్లి దుర్గాప్రసాద్. కుసుమ వెంకటేష్. భూపతి కుడిపూడి విద్యాసాగర్ .విత్తనాల శేఖర్. ముత్తా బత్తుల ప్రశాంత్. దొమ్మేటి దుర్గారావు. తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 5 నుంచి ఆధార్ క్యాంపులు



**మాడుగుల మే 1 నవభూమి** :మాడుగుల : మండలంలోని ఈ నెల 5 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కె.అప్పారావు గురువారం తెలిపారు. ఈ నెల 5 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు మొదటి విడత , 13 నుంచి 16 వరకు రెండో విడత ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కావున ఎవరైనా ఆధార్ కార్డులు అప్డేట్ చేసుకోవడం , మార్పులు చేర్పులు చేసుకోవడం వంటివి చేసుకోవాలని సూచించారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వీరయ్య చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎంపీ తెన్నేటి





**బాపట్ల-నవభూమి** : ఇటీవల దారుణ హత్యకు గురైన నాగులుప్పలపాడు మండల మాజీ ఎంపీపీ, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి నివాసానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**బాపట్ల - నవభూమి** :రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు గురువారం ఉదయం సచివాలయ సిబ్బందితో కలసి ఎన్టీఆర్ సామజిక భద్రత పింఛన్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రేయ.

## పెన్షన్ల పంపిణీ



**బాపట్ల - నవభూమి** :ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఫంక్షన్ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి కూచిపూడి ఝాన్సీ రాణి పెన్షన్లు పంపిణీలు చేశారు.

## సివిల్ సప్లయిస్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**బాపట్ల - నవభూమి** : బాపట్ల సివిల్ సప్లై ఆధ్వర్యంలో 139వ మే డే సందర్భంగా ఏఐటీయూసి జండా ను సివిల్ సప్లైస్ నాయకులు ఉమామహేశ్వరరావు జెండా ను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోతాత ఉమామహేశ్వర రావు, మేస్త్రిరిపులి శ్రీనివాస రావు, సెక్రటరీపరపత రెడ్డి శ్రీనివాస్ రావు , ప్రెసిడెంట్ఏమినేని శివరామ కుమార్, ట్రెజరర్ వెనుమల వెంకేస్వర రావు, విస్ ప్రెసిడెంట్ పేట శ్రీనివాస రావు, వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.




# మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను రక్షించుకుందాం

◆ సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ◆ ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం
◆ వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు ◆ పలు ప్రదేశాల్లో ర్యాలీలు నిర్వహించిన ఏఐటీయూసీ శ్రేణులు








**బాపట్ల - నవభూమి** : మేడే వర్ధిల్లాలి... ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. పోరాడితే పోయేదేం లేదు బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదాలతో ప్రపంచ కార్మికుల దినోత్సవం బాపట్ల జిల్లాలో గురువారం పండుగల జరిగింది. జిల్లాలో వాడవాడలా ఏఐటీయూసీ సీపీఐ జెండాలను అవిష్కరించారు. పలు ప్రాంతాల్లో రిక్షా యూనియన్లు, ఆటో యూనియన్ల ఆద్వర్యంలో తప్పెట్లతో డీజే పాటలతో ఉత్సాహంగా ఉరకలెత్తి కార్యికుల ఐక్యత చాటారు. ఏఐటీయూసీ సీపీఐ నాయకులు కార్మికుల చారిత్రాత్మక పోరాటాలు,మహానేతల త్యాగాలు, కార్మికులు చెమట చుక్కలతో రక్తార్పణంతో సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించుకుందాం అని శపథం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేఖ విధానాలపై మండిపడ్డారు. కార్మికులు కన్నెర్ర చేస్తే కాలిపోతారని హెచ్చరించారు.%-% బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ జిల్లా కేంద్ర బాపట్లతో పాటు కర్లపాలెంలోని పలు ప్రాంతాల్లో కార్మిక నాయకులతో కలిసి ఏఐటీయూసీ సీపీఐ బీకేఎంయూ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికుల్లో స్ఫూర్తి నింపిందన్నారు. కానీ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవ స్ఫూర్తితో కార్మిక చట్టాల రక్షించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.చీరాల నియోజకవర్గంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటి దాసు,సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్‌బాబు, బాసి పైడయ్య నేతృత్వంలో మున్సిపల్ కార్మికులు,ఆటో యూనియన్, డీజేలు,డప్పు వాయిద్యాలతో ఉత్సాహమైన ర్యాలీ నిర్వహించారు. అద్దంకి నియోజకవర్గంలో కేఎల్‌డీ ప్రసాద్, షేక్ మహ్మద్‌ముస్తాఫా నేతృత్వంలో వాడవాడలా ఎర్ర జెండాలను ఎగరవేశారు. రేపల్లెలో అంగన్‌వాడీ జిల్లా కన్వీనర్ వాణిశ్రీ, బాలాజీ, నాగాంజనేయులు,బిక్షాలు నేతృత్వంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేమూరు నియోజకవర్గంలో బండారు శ్రీనివాసరావు, బావిరెడ్డి ప్రభాకర్ నేతృత్వంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి.

### 4న ప్రశాంత వాతావరణంలో నీట్

# 2025 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

◆ పరీక్షలకు హాజరు కానున్న 2,334 మంది విద్యార్థులు ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.



**అనంతపురం,మే 01 నవభూమి** :మే 4న జరగనున్న నీట్ 2025 ప్రవేశ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీట్ 2025 ప్రవేశ పరీక్షల నిర్వహణ పై రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, అగ్నిమాపక శాఖ, ఆర్టీసి, ఇతర సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అడిషనల్ ఎస్పీ జడివి రమణమూర్తి ,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓఏ మలోల తదితరులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎంబిబిఎస్, బిడిఎస్, బిఏఎంఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న పరీక్షలు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ బాలురు నందు (360 మంది) గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ నందు (294 మంది) శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు(720 మంది) జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ అనంతపురం కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ నందు(480 మంది) కె ఎస్ ఎన్ గవర్నమెంట్ కాలేజీ ఉమెన్ నందు(480 మంది విద్యార్థిని, విద్యార్థులు 4న ఆదివారం మద్యాహ్నం 2.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ పరీక్షల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద, ప్రశ్నా పత్రాలు భద్రపరచే ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేయాలని పోలీస్ ఎస్కార్ట్ ల సహాయంతో ప్రశ్నా పత్రాలనుకస్టోడియన్ లు వివిధ బ్యాంకులలో వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని సూచించారు. వాటిని పరీక్షా కేంద్రాలకు తరలించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్ష లు జరిగేకేంద్రాల వద్దగల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్ట భద్రత ఏర్పాటు చేయాలని, పరీక్ష పూర్తి అయిన ఒక గంట తర్వాత వరకు అమలు చేసే విధంగా చూడాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాసే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు వారిని క్షుణ్ణంగా పరిశీలించాలని,పరీక్షా కేంద్రాల వద్ద వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ జామ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని,పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు.పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, జనరేటర్ లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, త్రాగునీటి వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలకు హాజరగు విద్యార్థులు సరియైన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం మరియు అవసరం ఉన్నచోట్ల బస్సులను ఆపే విధంగా వారికి ఆదేశాలు అందజేయాలని, ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రాల లో సిసి కె మెరాలు ఏర్పాటు చేయాలని, జామర్స్ ను ఒకరోజు ముందుగానే పూర్తి చేసి పరీక్షించాలని,విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్ లను ప్రతి పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవ నిమిత్తం ఓఆర్ఎస్ పాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ ఏర్పాటు ఉండాలన్నారు. పరీక్షా హాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు మొబైలు ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకు రాకూడదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో రెవెన్యూ తరఫున, పోలీస్ తరఫున ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్ లు పకడ్బందీగా చేయాలని, లైట్ లు, ఫ్యాన్ లు సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశానికి కలెక్టర్ కార్యాలయం ఏవో అలెగ్జాండర్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్, వైద్య శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, చీఫ్ సూపరింటెండెంట్స్,విద్యా శాఖాదికారులు, కార్మిక శాఖ అధికారులు, నీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల జనగణన అమలు శుభ పరిణామం





**బాపట్ల - నవభూమి** :గురువారం మే డే సందర్భంగా బాపట్ల జిల్లా లోని సమాజవాది పార్టీ కార్యాలయం (మేధ కాలేజీ ప్రాంగణం) నందు నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వము వచ్చే జనాభా లెక్కలలో కుల జనగణన కూడ లెక్కిస్తా మని దానికి సంబంధించి న ఆమోదం తెలుపుట పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఇతర పెద్దలతో కలిసి కేకు కోసి సంతోషాన్ని పంచుకున్నారు.మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం 1881 నుండి 1931 వరకు నిర్వి రామముగా జనాభా లెక్కల తో పాటు కుల జనగణన జరిగినట్లు 1941 లో రెండో ప్రపంచ యుద్ధం వలన కుల జన గణన ప్రక్రియ ఆగినట్లు తెలియజేశారు . స్వాతంత్రం వచ్చిన తర్వాత కేవలం ఎస్సీ, ఎస్టీ కులములు మాత్రమే లెక్కిస్తూ మిగతా ఓసీ బిసిలను కలిపి లెక్కిస్తున్నారు.నేతాజీ ములాయం సింగ్ యాదవ్ లల్లు ప్రసాద్ యాదవ్ , శరద్ యాదవ్ , బీపీ మండల్ ఇటీవల కాలంలో అఖిలేష్ యాదవ్ తేజస్వి యాదవ్ స్టాలిన్ తదితర బీసీ నాయకులు 90 సంవత్సరాల క్రితం చేపట్టిన సమాచారం ఆధారంగా నేటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాతిపదికగా చేపట్టడం ఏ విధంగా సమంజసం అని ప్రశ్నిస్తూ ఉన్నారు భారతదేశంలో కుల జనగణనకు సంబంధించిన వివిధ ఘట్టాలను వివరించే కుల జనగణన భారతదేశము కరపత్రమును ఆవిష్కరించారు బీహార్ , తెలంగాణ ఒరిస్సా కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో కుల జన గణన ప్రక్రియ పూర్తిగా కొన్నిచోట్ల అసంపూర్తి దశలలో కలదు ఎన్డీఏ ప్రభుత్వము హామీ ఇచ్చిన విధంగా కుల జనగణన ప్రక్రియ సకాలంలో ఎటువంటి లోపాలు లేకుండా న్యాయస్థానాలలో రాజ్యాంగబద్ధంగా నిలబడే విధంగా, చారిత్రాత్మకంగా, ఈ డబల్యు ఎస్ రిజర్వేషన్లు అమలులోకి. తీసుకుని వచ్చిన విధంగా, అదే చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కోరుకోవడం జరిగింది గతంలో కాంగ్రెస్ పార్టీ ఒకసారి ఎస్ ఈ సి సి 2011 చేపట్టి ప్రక్రియ సరిగా జరగలేదని సమాచారం పబ్లిష్ చేయలేదు అటువంటి పరిస్థితి రాకుండా ఎన్డీఏ ప్రభుత్వము కుల జన గణన అమలు జరిపి ఓబీసీ ప్రజల చిరకాల వాంఛను నెర వేర్చాలనే ఆశా భావాన్ని వ్యక్తం చేయడం జరిగింది తదనంతరం 500 మందికి పైగా పాదచారులకు ప్రయాణికులకు చల్లని మజ్జిగ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విలియం బూత్ కాలేజీ ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ బీసీ బహుజన బడుగు బలహీన వర్గాల నాయకులు గండికోట వెంకట్రావు కాండ్రు శరత్ కుమార్ బోయిన సూరిబాబు కొమ్మన బోయిన ఫణి కుమార్ ఎర్రాకుల వాసు దర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి పెన్షన్లు పంపిణీలు



**బాపట్ల - నవభూమి** : కర్లపాలెం మండలంలోని సమ్మెటవారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సువర్చల పంపిణీ చేశారు.

## చందనోత్సవంలో జరిగిన అపశృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### మృతుల కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలి - గన్నవరపు శ్రీనివాస్



**అమలాపురం, మే 1.( నవ భూమి ప్రతినిధి )** :పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం సింహాద్రి అప్పన్న స్వామి దేవస్థానంలో, నిర్వహించిన చందనోత్సవంలో జరిగిన అపశృతికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని గోడ కూలి మరణించిన మృతులకు న్యాయం . చేయాలని పి గన్నవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ అన్నారు.గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సింహాచలం పుణ్యక్షేత్రంలో జరిగే చందనోత్సవానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని అంత ప్రతిష్ట కలిగిన చందనోత్సవానికి హాజరయ్యే భక్తులకు అవసరమైన సౌకర్యాలను, భద్రతను కల్పించడంలో అధికారులు ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమయ్యారని విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. గోడ నిర్మాణంలో జరిగిన అవకతవకలు, కూలిపోవడానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయంపై పెదవి విప్పక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.వెంటనే ఈ ఘటనకు కారకులైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద ఘనంగా మేడే వేడుకలు



**బాపట్ల - నవభూమి** :బాపట్ల మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు 139వ మే డే సందర్భంగా ఏ ఐ యు సి జెండాను కోటి దాసు మాల్యాద్రిలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు డివి సుబ్బారావు, గోగమ్మ,కామాక్షి, సత్యవతి, దుర్గ, నాగమణి కుమారి , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం ఘటనపై త్రిసభ్య కమిటీ ఏం తేల్చనుంది?

**విశాఖపట్నం-నవభూమి** :సింహాచలంలో త్రిసభ్య విచారణ కమిటీ పర్యటిస్తోంది. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా నిన్న (బుధవారం) తెల్లవారుజామున గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందిన ఘటనపై కమిటీ విచారణ చేపట్టింది. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన విచారణ బృందం.. గోడ నిర్మాణం, క్యూలైన్ ఏర్పాటు అంశాలపై ఆరా తీస్తోంది. సింహాచలంలో గోడ కూలి భక్తులు మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించింది. మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ అధ్యక్షతన, ఈగల్ విభాగాధిపతి ఐజీ ఆకే రవికృష్ణ, జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు సభ్యులుగా కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమాదంపై 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యుల బృందం ఈరోజు (గురువారం) సింహగిరికి చేరుకుంది. కమిటీ సభ్యులకు ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో సుబ్బారావు స్వాగతం పలికారు. విచారణ కమిటీ సభ్యులు ముందుగా స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రమాదం జరిగిన స్థలం వద్దకు చేరుకున్నారు. మట్టి శాంపిల్స్‌ను సేకరించారు. అలాగే గోడను ఎలా నిర్మించారు అనే దానిపై కమిటీ నేరుగా ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించింది. గోడను ఎప్పుడు కట్టారు అనేదిపై సభ్యులు ఆరా తీస్తున్నారు. అనంతరం అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఇంజనీరింగ్ అధికారులతో పాటు ప్రసాదం స్కీమ్ కింది ఈ నిర్మాణం జరిగిన నేపథ్యంలో టూరిజమ్ డిపార్ట్‌మెంట్ అధికారులను కూడా సమావేశానికి పిలిచారు.

